ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 11-12-2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రతిష్టాత్మక ఏడవ విడత స్మార్ట్ ఇండియా హాకథాన్ 2024 సాఫ్ట్‌వేర్ ఎడిషన్ ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభమైంది.

2. తెలంగాణలో శాసనసభ , శాసనమండలికి సభ్యులకు సభ వ్యవహారాలపై అవగాహన పెంచేందుకు డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఓరియెంటేషన్ కార్యక్రమం ఈ రోజు ప్రారంభమైంది.

3. ఎస్సీ వర్గీకరణపై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ ఈరోజు నల్లగొండ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోంది.

4. రాష్ట్రపతి శీతాకాల విడిది పర్యటన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.

**SMART INDIA HACKATHON- HYDERABAD:**

ప్రతిష్టాత్మక ఏడవ విడత స్మార్ట్ ఇండియా హాకథాన్ 2024 సాఫ్ట్‌వేర్ ఎడిషన్ ఈ రోజు దేశవ్యాప్తంగా 51 కేంద్రాల్లో ప్రారంభమైంది. 36 గంటల పాటు ఈ హ్యాకథాన్ జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో కేంద్ర విద్యాశాఖ

మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వర్చువల్ గా ప్రారంభించారు. రాష్ట్రంలో IIT-హైదరాబాద్, శంషాబాద్ లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ హ్యాకథాన్ నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు నాలుగు వందలమంది విద్యార్థులు , యువ శాస్త్రవేత్తలు 57 బృందాలుగా వ్యవసాయం , సముద్ర విజ్ఞానం , సంబంధిత అనుబంధ రంగాలకు చెందిన సమస్యలపై అనుసరణీయ పరిష్కారాలను ఆవిష్కరించేందుకు ఈ రెండు కేంద్రాలలో పోటీ పడుతున్నారు. వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో హ్యాకథాన్‌ను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ BJ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవాళి సమస్యలకు సమిష్టిగా పరిష్కారాలు వెతకాలని , అందుకు తగిన సాంకేతికతలను అభివృద్ధి చేయాలని విద్యార్థులకు సూచించారు. నేటి విద్యార్థులు వికసిత భారత పౌరులుగా తమ జీవితాలతో పాటూ మానవాళికి వెలుగు కావాలనీ సూచించారు.

( Sound byte- BJ Rao)

AICTE ఫైనాన్స్ బ్యూరో డైరెక్టర్ గుజ్జు మనుశ్రీ మాట్లాడుతూ , ప్రజల జీవనాన్ని సులభం చేసే ఆధునిక పరిజ్ఞానాలపై కృషి చేయాలని సూచించారు.

ఇన్కాయిస్ సీనియర్ సైంటిస్ట్ సుధీర్ జోసెఫ్ మాట్లాడుతూ , సముద్ర విజ్ఞాన అంశాలలో అపార అవకాశాలున్నాయని చెప్పారు.

MSL

**హ్యాకథాన్ యాడ్**

హైదరాబాద్ ఐఐటీలో జరిగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలను రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సహజ వనరులను కాపాడుకుంటూ తక్కువ నీరు ఉపయోగించి , ఎరువులు వాడకం తగ్గిస్తూ సాగుచేసేలా, పండించిన పంటకు మెరుగైన మార్కెట్‌ను కల్పించడమే లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానం , ఆవిష్కరణలు రూపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్ణాటకకు చెందిన ఐ కార్ డైరెక్టర్ శ్రీనివాస్ దేశాయ్ , పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

SANGAREDDY PTC

**వర్క్ షాప్**

తెలంగాణలో శాసనసభ , శాసనమండలి సభ్యులకు సభ సభా వ్యవహారాలపై అవగాహన పెంచేందుకు డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఓరియెంటేషన్ కార్యక్రమం ఈరోజు ప్రారంభమైంది. రెండు రోజుల పాటు ఈ వర్క్ షాప్ జరగుతుంది. దిల్లీకి చెందిన పబ్లిక్ రీసెర్చ్ , స్టడీస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు శాసనసభ విధానాలు , వ్యవహారాలు, నిబంధనలు, నియంత్రణలు, సంప్రదాయాలను సభ్యులకు వివరిస్తారు. తొలిరోజు శూన్యగంట , తీర్మానాలు, వాయిదా తీర్మానాలు, ప్రత్యేక ప్రస్తావనల వినియోగం, ప్రశ్నోత్తరాల కార్యక్రమాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయి. రెండోరోజు శాసనసభ బిల్లులపై చర్చ, బడ్జెట్, శాసనసభ కమిటీలపైనా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అయితే ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ సభ్యులు బహిష్కరించారు. ప్రతిపక్ష

సభ్యుల హక్కులకు స్పీకర్ భంగం కలిగిస్తున్నారని , పార్టీ ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేస్తున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు విమర్శించారు. ఈ విమర్శలపై స్పందించిన సభాపతి గడ్డం ప్రసాద్.. స్పీకర్ సభలో సభ్యులందరికీ చెందినవారని , తాను స్పీకర్ గా ఎన్నికయ్యేందుకు ప్రతిపక్షాలు కూడా సహకరించాయన్న సంగతి గుర్తు చేశారు

డెస్క్

**ఎస్సీ వర్గీకరణ**

ఎస్సీ వర్గీకరణపై ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ , యాదాద్రి భువనగిరి , సూర్యాపేట జిల్లాల నుంచి వచ్చిన దళితులు , దళిత సంఘాల నాయకులు , ప్రజాప్రతినిధులు కమీషన్ చైర్మన్ ను కలిసి తమ వాదనలు వినిపించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా కొంతమంది వినతిపత్రాలు సమర్పించగా , వ్యతిరేకిస్తూ మరికొంతమంది విజ్ఞాపనలు అందించారు.. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ జస్టిస్ శమీమ్ అక్తర్ మాట్లాడుతూ... విచారణలో తన దృష్టికి వచ్చిన అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు.

పిటిసి, నల్లగొండ జిల్లా

**పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట జిల్లాలోని గౌరవెల్లి ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించే కాలువలకు 430 కోట్ల రూపాయాలను కేటాయించినట్టు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.  హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిన్న రాత్రి జరిగిన మాజీ శాసనసభ్యుడు బొమ్మ వెంకటేశ్వర్లు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కాలువలు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం విద్య , వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

సిద్దిపేట జిల్లా పీటీసి

**ఎమ్మార్సీ**

విద్యారంగం బలోపేతానికి మండల స్థాయిలో ఏర్పాటైన మానవ వనరుల కేంద్రం(MRC) ఎమ్మార్సీలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికీ 41వేల 460 రూపాయల చొప్పున మంజూరు చేసింది. సంగారెడ్డి జిల్లాలో ఉన్న 28 ఎమ్మార్సీలకు 11 లక్షల 60 వేల 880 రూపాయలు విడుదలయ్యాయి. నిధులతో ఎమ్మార్సీలో నిర్వహణ ఖర్చులు విద్యుత్ చార్జీలు , స్టేషనరీ కొనుగోలు, ఇంటర్నెట్ బిల్లుల చెల్లింపు , కార్యాలయ నిర్వహణ ఖర్చులకు ఎంఈఓలు వినియోగించుకోనున్నారు.

SANGAREDDY. PTC

**CS**

శీతాకాల విడిది సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణ పర్యటన సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి  ఉన్నతాధికారులతో ఏర్పాట్లను  సమీక్షించారు. రాష్ట్రపతి నిలయంలో శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ఈ నెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు బస చేస్తారు. రాష్ట్రపతి పర్యటన నిరాటంకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. ఈ పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని శాఖలను ఆదేశించారు. అటవీ శాఖ పాములు పట్టుకునే వారిని రంగంలోకి దించి ముందుగానే రాష్ట్రపతి నిలయం ఆవరణలో సర్పాలు లేకుండా చూడాలని చెప్పారు. పోలీస్ శాఖను విస్తృతంగా భద్రత ప్రణాళిక రూపొందించాలని, ట్రాఫిక్ ఏర్పాట్లు బందోబస్తు విషయంలో జాగ్రత్త వహించాలని కూడా శాంతి కుమారి ఆదేశించారు.

PN

**జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన**

యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలోని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో ఎల్లుండి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన     ,  ఇన్స్పైర్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రదర్శనలో 131 ఇన్స్పైర్ ప్రదర్శనలతో పాటు 150 సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఉంటాయని ఆయన వెల్లడించారు. విద్యార్థితో పాటు ఒక గైడ్ టీచర్ ప్రదర్శనల్లో పాల్గొంటారని ఆయన వివరించారు.

పీ టీ సీ యాదాద్రి భువనగిరి

**సీఎంఆర్**

ఈ నెల 15లోగా పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ ఇవ్వాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో వానాకాలం , యాసంగి 2023-2024 సీజన్ సీఎంఆర్ అప్పగించడం, ఖరీఫ్ -2024-2025 సీజన్ ధాన్యానికి సంబంధించి బ్యాంక్ గ్యారంటీ అందజేయడంపై జిల్లాలోని రా రైస్ మిల్లర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొందరు మిల్లర్ల నుంచి గత వానాకాలం, యాసంగి సీజన్ల నుంచి సీఎంఆర్ ఇంకా పెండింగ్ ఉందని తెలిపారు. పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**గీతా జయంతి**

గీతా జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటుగా , ఇతర ఆలయాల్లో గీతా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గీత హోమం, గీతా పారాయణం , దశమ స్కంద పారాయణాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులతో భగవద్గీత పఠనం గావించారు.

పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా